17 వ
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా



# నరసాపురం ఎంపీ స్థానానికి ఒక నామినేషన్ దాఖలు



**భీమవరం, మేజర్ న్యూస్:** ఆరవ రోజు నామినేషన్ల ప్రక్రియలో భాగంగా బుధవారం నరసాపురం పార్లమెంటరీ నియోజకవర్గానికి ఒక నామినేషన్ మాత్రమే దాఖలు అయినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు .స్వతంత్ర అభ్యర్థిగా ఆనంద్ చందూలాల్ జాస్తి ఒక సెట్టు నామినేషన్ పత్రాలను నరసాపురం పార్లమెంటరీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ కు అందజేయడం జరిగింది.నరసాపురం పార్లమెంటరీ నియోజకవర్గానికి పోటీగా ఇప్పటివరకు 15 మంది అభ్యర్థులు 21 సెట్ల నామినేషన్లను దాఖలు చేయడం జరిగింది. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో బుధవారం 35 మంది అభ్యర్థులు 41 సెట్లు నామినేషన్లను దాఖలు చేయడం జరిగింది. ఆచంట నియోజవర్గంలో నలుగురు అభ్యర్థులు ఐదు సెట్లు, పాలకొల్లు నియోజకవర్గం లో ఆరుగురు అభ్యర్థులు 8 సెట్లు, నరసాపురం నియోజకవర్గంలో ఐదుగురు అభ్యర్థులు ఏడు సెట్లు, భీమవరం నియోజకవర్గం లో ఒక అభ్యర్థి రెండు సెట్లు, ఉండి నియోజకవర్గంలో 9 మంది అభ్యర్థులు తొమ్మిది సెట్లు, తణుకు నియోజకవర్గంలో 5 మంది అభ్యర్థులు ఐదు సెట్స్, తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో ఐదు మంది అభ్యర్థులు ఐదు సెట్లు నామినేషన్లను దాఖలు చేయడం జరిగింది.

## దెందులూరు కూటమి అభ్యర్థిగా
# బి ఫామ్ అందుకున్న చింతమనేని

### శ్రీకాకుళం ఎన్నికల ప్రచారంలో ఉన్న చంద్రబాబు అందజేత



**శ్రీకాకుళం/పెదవేగి,మేజర్‌న్యూస్:** దెందులూరులో కూటమి అభ్యర్థి విషయంలో నెలకొన్న ఉత్కంఠతకు తెరపడింది. దెందులూరునుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన టీడీపీ అభ్యర్థి చింతమనేని ప్రభాకర్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి గారపాటి సీతామాంజనేయ చౌదరి(గారపాటి చౌదరి) మధ్య ఊగిసలాడిన అభ్యర్థిత్వంలో చివరకు చింతమనేని ప్రభాకర్ వైపు టీడీపీ అధిష్టానం మొగ్గుచూపింది. ఇటీవల ఈనెల 21వ తేదీన పార్టీ కార్యాలయానికి వచ్చి బీ ఫామ్ తీసుకెళ్లమనే సంకేతాలుకూడా పార్టీ నాయకత్వం నుంచి చింతమనేనికి అందింది. అయితే బీ పామ్ కోసం రాష్ట్ర కార్యాలయానికి వెళ్ళిన చింతమనేనికి నిరాశే ఎదురైంది. అయినప్పటికీ పార్టీ అధినేత ఆశీస్సులు తనకు ఉన్నాయని, తనకే బీ ఫామ్ వస్తుందనే నమ్మకంతో 22వ తేదీన చింతమనేని ప్రభాకర్ నామినేషన్ వేశారు. ఆ తరువాతకూడా నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి.ఇదిలా జరుగుతుండగానే మం గళవారంరాత్రి టీడీపీ అధినేతనుంచి చింతమనేనికి ఫోన్ వచ్చింది. బుధవారం శ్రీకాకుళం వచ్చి బీ ఫామ్ తీసుకెళ్ళమని చెప్పారు. దీంతో దెందులూరులో నెలకొన్న ప్రతిష్ఠంబనకు తెరపడింది. బీ ఫామ్ చింతమనేని చేతికి వచ్చింది. దీనితో దెందులూరు నియోజకవర్గం లో తెలుగుదేశంపార్టీ శ్రేణుల్లోహర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.బుధవారం ఉదయం హుటాహుటీన శ్రీకాకుళం వెళ్ళిన చింతమనేనికి టీడీపీ అదినేత చం ద్రబాబునాయుడు పార్టీ బీ ఫామ్ అందించి, శుభాకాంక్షలు చెప్పారు. దెందులూరులో నీదే గెలుపు... గెలిచిరా అంటూ చంద్రబాబునాయుడు అన్నారని ప్రభాకర్ తెలిపారు.

# వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల గోపి నామినేషన్

### ఎంపీ అభ్యర్థి ఉమాబాలతో సహా భారీగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు







**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** పాలకొల్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు , పాలకొల్లు మండలం పూలపల్లి వై జంక్షన్ నుంచి డా.. బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళు లర్పించిర్యాలీగాబయలుదేరిమున్సిపల్ కార్యాలయము నందు నామినేషన్ వేశారు, ఈ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల, ప్రజలకు అభివాదం చేస్తూ ఊరేగింపు జరిగింది,తిరుమలతిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు మేకశేషుబాబు, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ , వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు గుణ్ణం నాగబాబు,రాష్ట్ర పంచాయతీరాజ్ ప్రధాన కార్యదర్శి డిసిఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుకూరి కుమార దత్తాత్రేయ వర్మ , ముచ్చర్ల శ్రీరామ్ , అడబాల వెంకటరమణ, పాలకొల్లు పట్టణ అధ్యక్షులు చందక సత్తిబాబు ,వేలాదిగా వివిధ హోదా కలిగిన నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి
### యువతకు దిశ, దశ నిర్దేశించిన కూటమి అభ్యర్థి రోషన్ కుమార్



**లింగపాలెం, మేజర్ న్యూస్:** చింతలపూడి నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి, యువ నాయకులు సొంగ రోషన్ కుమార్ ములగలంపాడు పెళ్లి కార్యక్రమం చూసుకొని వస్తూబుధవారం అదే గ్రామం లో యువత తో కాసేపు ముచ్చటించారు. యువత కు దశ,దిశ నిర్దేశించారు.ఈసారి ఆలోచించి ఓటు మీరు వేయడమే కాకుండా అందరితో కూడా సైకిల్ గుర్తు పై ఓటు వేయించి చంద్రబాబుని ముఖ్యమంత్రి గా, పుట్టా. మహేష్ యాదవ్ ని పార్లమెంట్ కు, నన్ను మీ ఎమ్మెల్యే గా గెలిపించుకోవాలని కోరారు.కరోనా సమయంలో మీ గ్రామం రెడ్ జోన్ లో ఉన్నప్పుడు నేను అమెరికా లో ఉండి కూడా మిమ్మల్ని కాపాడుకొన్నాను అని చెప్పినప్పుడు గ్రామస్తులంతామీ ఋణం తీర్చుకొనే సమయం వచ్చింది అని,మీరే మా ఎమ్మెల్యే అని గట్టిగా నినాదాలు చేశారు. బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకొన్నారు.

## వైసిపి అభ్యర్థిని రాజ్యలక్ష్మి నామినేషన్‌కు తరలిన నేతలు





**టి.నర్సాపురం,మేజర్ న్యూస్:** పోలవరం నియోజకవర్గం వైఎస్ఆర్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని తెల్లం రాజ్యలక్ష్మి నామినేషన్ దాఖలు చేస్తున్న సందర్భంగా బుధవారం జగ్గవరం గ్రామంనుంచి సుమారు 70 మోటార్ సైకిళ్లతో అభిమానులుర్యాలీగా బయలుదేరారు .ర్యాలీని వైఎస్ఆర్సిపి నాయకులు వంటిపల్లి సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వరరావుజండాఊపిమోటార్‌సైకిల్ ర్యాలీని ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.పోలవరం నియోజకవర్గం అత్యధిక మెజారిటీ గెలిచే పార్టీ వైఎస్సార్ అని, మరల సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని పరిపాలిస్తారని, సంక్షేమ ఫలాలు అందాలి అంటే జగన్ మోహన్ రెడ్డి రావాలనిపేర్కొన్నారు. జై జగన్ జై జై జగన్ అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ గా బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీతారాంపురంలో ముదునూరి ప్రజా ఆశీర్వాద పర్యటన



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్:** మండలంలోని సీతారాంపురం లో వైయస్సార్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు బుధవారం ప్రజా ఆశీర్వాద ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగాపలుచోట్ల జరిగిన సమావేశాల్లో ముదునూరి మాట్లాడుతూ ఈ ఐదు సంవత్సరాలలో నియోజకవర్గంలో మునుపన్నడు జరిగినటువంటి అభివృద్ధి చేసి చూపించానని అన్నారు. అనేక కీలక ప్రాజెక్టులు పురోగతిలో ఉన్నాయని వాటిని కూడా పూర్తి చేసేందుకు మరో ఐదేళ్లు అవకాశం ఇవ్వాలని కోరారు. ప్రచారం ప్రారంభంలో జేబీరా విద్యాసంస్థల్లో ఆతిథ్యమిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొండపాటి వెంకట్, జే బీరా విద్యాసంస్థల డైరెక్టర్ పిన్ని బీర, శారా, పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులుపాల్గొన్నారు.

# ఆశీర్వదించండి - గెలిపించండి

### మీరే నా సైన్యం .. మీరే నా ధైర్యం
### భీమవరం నియోజవర్గ అభివృద్దే ధ్యేయంగా కృషి
### ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి అంజిబాబు





**భీమవరం,మేజర్ న్యూస్ :** మీరే సైన్యం .. మీరే నా ధైర్యమని, మీ ఆశీర్వచనాలే మన గెలుపునకు అడుగులని మాజీ ఎమ్మెల్యే, భీమవరం ఉమ్మడి పార్టీలఎమ్మెల్యే అభ్యర్థి పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. బుధవారం ఉండి రోడ్డులోని కోస్టల్ సిటి సెంటర్ ( మల్టీప్లెక్స్) నుంచి ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి అంజిబాబు నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమవరం నియోజవర్గ అభివృద్దే ద్యేయంగా పని చేస్తానని, పదేళ్ల పాలనలో ఎమ్మెల్యేగా భీమవరాన్ని ఎంతో చేశానని, మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని అన్నారు. రాక్షస అరాచక పాలనలో ఉన్న భీమవరాన్ని ప్రశాంత వాతావరణంలో ఉన్న భీమవరంగా మార్చుకుందామని అన్నారు. కూటమి విజయం తథ్యమని, రానున్న రోజులన్నీ మంచి రోజులేనని, రాక్షస పాలనకు చరమగీతం తప్పదని అన్నారు. గ్రామాలు పట్టణాలు అభివృద్ధి చెందాలంటే కూటమి విజయంతోనే సాధ్యామవుతాయని అన్నారు. మీ ఆశీర్వాదాంతో గ్లాస్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే అంజిబాబు కోరారు. టిడిపి రాష్ట్ర పొలిటికల్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామ లక్ష్మి, బిజెపి ఎంపి అభ్యర్థి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ, టీడీపి జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే మంతెన రామరాజు మాట్లాడుతూ గ్లాస్, కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షులు కోటికలపూడి గోవిందరావు, పట్టణ అధ్యక్షులు చెన్నమల చంద్రశేఖర్, వబిలిశెట్టి రామకృష్ణ, బండి రమేష్ కుమార్, కత్తుల నిలేంద్ర, మల్లినిడి తిరుమల రావు, కోళ్ల నాగేశ్వరరావు, మామిడిశెట్టి ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే కుమారుడు పులపర్తి ప్రశాంత్ పాల్గొన్నారు.

# అట్టహాసంగా టీడీపీ అభ్యర్థి 'కొలుసు' నామినేషన్



### ఎంపీ అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్ తో సహా కూటమి నేతలు హాజరు





**నూజివీడు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం, జనసేన, బీజేపీ ల ఉమ్మడి అభ్యర్థి, పెనమలూరు శాసన సభ్యులు కొలుసు పార్థ సారధి బుధవారం నామినేషన్ పత్రాలను నూజివీడు రెవెన్యూ అధికారి వై భవాని శంకరికి అందజేశారు. అంతకు ముందు తన నివాసంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు సారధి దంపతులు. అనంతరం స్థానిక టీడీపీ కార్యాలయ నుండి భారీ స్థాయి లో ఊరేగింపు గా టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలకు చెందిన నాయకులు, అభిమానులతో పార్ధ సారధి బయలుదేరారు. పుర విధులు మీదుగా రెవిన్యూ డివిజన్ కార్యాలయం కు చేరుకున్నారు. పార్ధ సారధి తన సతీమణి కమల లక్ష్మి తో కలసి నామినేషన్ పత్రాలను ఆర్డిఓ భవాని శంకర్ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరు పార్లమెంటు అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్, నూజివీడు నియోజకవర్గ జనసేన పార్టీ కన్వీనర్ బర్మా ఫణి బాబు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కాపా శ్రీనివాస్ రావు, చిట్నేని శివరామకృష్ణ, చెరుకూడు దుర్గాప్రసాద్, మందపాటి బసవరెడ్డి, మోరంపూడి శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు. నూజివీడు నియోజకవర్గ పరిధిలోని నూజివీడు, ఆగిరిపల్లి ముసునూరు మండలాలకు చెందిన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 6వ రోజు దెందులూరు అసెంబ్లీ కి 7గురు అభ్యర్థులు 9 నామినేషన్ల దాఖలు



**ఏలూరు, మేజర్ న్యూస్ :** దెందులూరు అసెంబ్లీ నెం 64 నియోజకవర్గనికి ఆరువరోజు అయిన బుధవారం ఏడుగురు అభ్యర్థులు 9 నామినేషన్ల ను దాఖలు చేసినట్లు దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి మరియు జిల్లా జాయింట్ కలక్టర్ బి.లావణ్య వేణి తెలియజేస్తారు. వీటిలో వై .యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ తరుపునఇద్దరు అభ్యర్థులైన రామచంద్ర రావు కొఠారు రెండు సెట్లు,అబ్బయ్యచౌదరి కొఠారు రెండు సెట్లు,అలాగే ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఆలపాటి నరహింహ మూర్తి ఒక నామినేషన్ సెట్ స్వతంత్ర అభ్యర్థులగా నూతి రవీంద్ర ఒక సేటు నూతి నాగరాజు ఒక సేటు పచ్చిగోళ్ళ జాన్ ధర్మరాజు ఒక సేటు చెరుకూరి శ్రీరామ్ కుమార్ ఒక సెట్ నామినేషన్ దాఖలు చేసినట్టు రిటర్నింగ్ అధికారి బి.లావణ్య వేణి తెలిపారు.ఏప్రిల్ -25 వ తేది మధ్యాహ్నం 3 గంటల వరకు దాఖలుకాబడిన అన్ని నామినేషన్లు 26న ఉదయం 11 గం లకు అభ్యర్థుల సమక్ష%శీ%లో దెందులూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారిర్ వారిచే పరిశీలించడం జరుగుతుంది అని తెలిపారు 29న మధ్యాహ్నం 3గంటల లోపున నామినేషన్ ఉపసంహరించుకొనదలచిన అభ్యర్థులు రిటర్నింగ్ అధికారి వారికీ అందజేయవచ్చు అని తెలిపారు. అభ్యర్థులు దాఖలు చేసిన అఫిడవిట్ లలో ఇచ్చిన సమాచారంలో ఏ విధమైన ఖాళీలు ఉన్న ఎడల నామినేషన్ స్వీకరణ చివరి రోజు అనగా 25వ తేదీ మధ్యాహ్నం 3 గంల లోపు రివైజ్డ్ అఫిడవిట్ దాఖలు చేయ్యాలని తెలిపారు అలాగే నామినేషన్ దాఖలు చేసిన గుర్తింపు పొందిన పార్టీల అభ్యర్థులు వరిజనల్ ఫారంఎ మరియు బి లను (ఇన్క్ సంతకం) నామినేషన్ పత్రంల స్వీకరణ చివరి రోజు ది25.04.2024 న మధ్యాహ్నం 3 గం ల లోపు తప్పని సరిగా అందజేయాలని ఫారం ఎ మరియు బి జిరాక్స్ కాఫీ లు తీసుకోనబడవని తెలిపారు.

ఎన్నికల కమిషన్ సూచనల మేరకు శాసన సభ నియోజకవర్గమునకు పోటి చేయు అభ్యర్థి 40 లక్షలు మించి ఎన్నికల నిమిత్తం ఖర్చు పెట్టరాదు అని చెప్పారు .అలాగే పోటి చేయు అభ్యర్థులు ఎన్నికల నిమిత్తం ప్రత్యేకంగా తెరువబడిన బ్యాంకు అకౌంట్ ద్వారా మాత్రమే ఎన్నికలకు సబంధించిన జమ/ఖర్చులు చేయవలెనని అలాగే ఎన్నికల ప్రక్రియ పూర్తీ అగు వరకు వారి ఎన్నికల ఖర్చుకు సంబంధించి ఒక వ్యక్తికి 10వేలు మాత్రమే నగదు రూపేణ చెల్లించాలని అంతకు మించి చెల్లించవలసిన సందర్భంలలో చెక్కు రూపేణ చెల్లించాలని తెలిపారు. పోటి చేయు అభ్యర్థి రోజు వారిగా చేసిన ఖర్చులను రిటర్నింగ్ అధికారి వారు ఇచ్చిన డే టు డే అకౌంట్ బుక్ నందు నమోదు చేసి ఎక్స్ పిండిచర్ వారి చే తనిఖి చేయుంచ లని దెందులూరు రిటర్నింగ్ అధికారి బి.లావణ్య వేణి తెలిపారు .

## ఎన్నికల పరిశీలకులు రామన్ తో జిల్లా ఎస్పీ భేటీ



**ఏలూరు, మేజర్ న్యూస్:** రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కైకలూరు నూజివీడు చింతలపూడి పోలవరం ప్రత్యేక అబ్జర్వర్గా నియమితులైన డైరెక్టర్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్మెంట్ తమిళనాడు రాష్ట్రానికి చెందిన రామన్ ఎస్ ఏ, ఐఏఎస్ వారు ఏలూరు విచ్చేశారు.

ఈ నేపథ్యంలో ఏలూరు జిల్లా ఎస్పీ డి మేరీ ప్రశాంతి అబ్జర్వర్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు.

## రాష్ట్ర భవిష్యత్తు కోసం కూటమి అభ్యర్థి కామినేని శ్రీనివాస్ దంపతుల పూజలు



**కైకలూరు, మేజర్ న్యూస్ :** కామినేని స్వగ్రామం వరాహపట్నం లో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం లో కామినేని దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి, భవిష్యత్తు, అలాగే కైకలూరు నియోజకవర్గ అభివృద్ధి భావితరాల భవిష్యత్తు కోసం పూజలు నిర్వహించిన, తెలుగుదేశం పార్టీ – జనసేన పార్టీ – భారతీయ జనతా పార్టీ ఉమ్మడి కూటమి అభ్యర్థి కామినేని శ్రీనివాస్ సతీమణి మనోరమ కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని జగన్ అప్పుల ఊబిలోకి ముంచేసారని ఈ అప్పు భారమంతా ప్రజలపైనే పడుతుందని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేయలేదని దీనితో త్రాగు సాగునీటి కష్టాలు ఏర్పడ్డాయని కూటమి అధికారంలోకి రాగానే జలజీవన్ మిషన్ ద్వారా త్రాగు. సాగు నీరు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ,కైకలూరు పట్టణ టిడిపి అధ్యక్షులు యమ్.డి.జానీ,మండల టిడిపి ప్రధాన కార్యదర్శి పి.రాధకృష్ణ,ఏకుల కిట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నరసింహారాజు పుట్టినరోజు వేడుక



**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :**పెనుమంట్రలో ఘనంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీ రంగనాథరాజు తనయుడు చెరుకువాడ నరసింహారాజు ( నరేష్) యువ నాయకుడు పుట్టినరోజు వేడుకలు పెనుమంట్ర వైయస్సార్ సి పి గ్రామ అధ్యక్షుడు తేతలి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువ నాయకులు యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# జగనన్న పాలన చూసి మమ్మల్ని గెలిపించాలి





### ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరంగనాథరాజు, ఎంపీ అభ్యర్థి ఉమాబాల

**పెనుమంట్ర, మేజర్ న్యూస్:** జగనన్న పాలన చూసి ప్రతి ఒక్కరూ తమకు ఓట్లు వేయాలని ఆచంట వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకువాడ శ్రీ రంగనాథ రాజు కోరారు. పెనుమంట్ర మండలం నత్తా రామేశ్వరంలో ఆయన ఎంపి అభ్యర్థి గూడూరి ఉమాబాల రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మేడపాటి షర్మిలా రెడ్డిలుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రంగనాథ రాజు మాట్లాడుతూ నవరత్నాల్లాంటి సంక్షేమ పథకాలతో వైఎస్ జగన్మోహన్రెడ్డి పేదల హృదయాల్లో సుస్థిరస్థానం సంపాదించుకు న్నారన్నారు. కుల మత వర్గ బేధాలు లేకుండా అర్హతే ప్రామాణికంగా నేరుగా ఇంటికే సంక్షేమ లబ్ధి అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్ కు మాత్రమే దక్కుతుందన్నారు. ఇప్పుడున్న సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా, ప్రజలకు మరింత మేలు జరగాలన్నా మరోసారి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సీఎం కావాలన్నారు.

కూటమి పేరుతో ప్రజలను మోసం చేసేందుకు వస్తున్న చంద్రబాబు కల్లబొల్లి మాటలను ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. ఎంపి అభ్యర్థి గూడూరి ఉమాబాల మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వాలు చెయ్యని అభివృద్ధి, సంక్షేమం వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో సాధ్యమైందన్నారు. మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్నను గెలిపించాలని కోరారు.

## జిల్లా కలెక్టర్‌తో పోలీసు అబ్జర్వర్ శ్రీధర్ భేటీ



**ఏలూరు, మేజర్ న్యూస్ :** ఎన్నికల సంఘం ద్వారా ఏలూరు జిల్లా ప్రత్యేక పోలీస్ అబ్జర్వర్ గా నియమితులైన కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఐపీఎస్ అధికారి పి . శ్రీధర్ బుధవారం జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ను ఏలూరు కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ప్రజలందరూ నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యలను కలెక్టర్ ను శ్రీధర్ అడిగి తెలుసుకున్నారు. అక్రమ మద్యం నియంత్రణ, రాజకీయ పార్టీలు ప్రజలను ప్రలోభపరచకుండా పటిష్టమైన చర్యలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ శ్రీధర్ కు సూచించారు.

## వెన్నుపోటు చంద్రబాబు కూటమిని ఓడించాలి

### వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆళ్ల నాని



**ఏలూరు, మేజర్ న్యూస్:** జగనన్న 5 ఏళ్ల పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమం అందించారని, రానున్న జగన్ మోహన్ రెడ్డి పాలనలో మరిన్ని సంక్షేమ పథకాలతో అక్క, చెల్లెమ్మల జీవితాల్లో వెలుగులు.నింపే విధంగా పాలన సాగించే ప్రణాళికలు సిద్ధం చేశారని, రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తు పై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఏలూరు వైసిపి అభ్యర్థి ఆళ్ల నాని విజ్ఞప్తి చేశారు , వెన్నుపోటు దుష్ట కూటమిని ఓడించి, చంద్రబాబుకి బుద్ధి చెప్పాలని, మాజీ ఉప ముఖ్యమంత్రి, వై. ఎస్. ఆర్.సి.పి. జిల్లా అధ్యక్షులు ఆళ్ల నాని ప్రజలను కోరారు. బుధవారం ఫిరంగుల దిబ్బ లో ఎన్నికల ప్రచారంలో భాగంగా 23 డివిజన్ కార్పొరేటర్ కలువకొల్లు సాంబ ఆధ్వర్యంలో ఆళ్ల నానికి హారతులతో, పూల వర్షం కురిపించి స్వాగతం పలికారు. ఆళ్ల నాని ఇంటింటికి తిరిగి ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరిస్తూ, రానున్న కాలంలో మరిన్ని పథకాలు జగనన్న ప్రభుత్వం చేపడుతుందని, ఎమ్మెల్యేగా తనకు, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ యాదవ్ కు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తు పై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, కో అప్షన్ మెంబర్ ఎస్. ఎమ్. ఆర్. పెదబాబు, జాన్ గుర్నాద్, ఏ. ఎమ్. సి. చైర్మన్ నెరుసు చిరంజీవి, మాజీ చైర్మన్ మంచెం మైబాబు, డిప్యూటీ మేయర్లు గుడిదేశీ శ్రీనివాస్, ఎన్. సుధీర్ బాబు, కార్పొరేటర్లు, పొలిమేర హరికృష్ణ, మద్దాల ఫణి, స్థానిక నాయకులు కుప్పాల ఆంజనేయులు, దొనేపూడి శ్రీను, కొమ్మటి సత్యనారాయణ, గురిపూడి కిరణ్, రెడ్డి రామకోటి, అలవా శంకర్, నక్క దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ పై సెక్టార్ అధికారులకు శిక్షణ




**దెందులూరు,మేజర్ న్యూస్:** దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గము లోని 23 సెక్టార్ ఆఫీసర్లకు పోస్టల్ బ్యాలట్ ఉపయోగించుకొను విధానము గురించి శిక్షణకార్యక్రమన్ని దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, జిల్లాజాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి దెందులూరు రిటర్నింగ్ అధికారి కార్యాలయమలో బుదవారం సాయంత్రం నిర్వహించారు.అందరు సెక్టార్ ఆఫీసర్లకు పూర్తిగా పోస్టల్ బ్యాలట్ ఉపయోగించుకొను విధానము గురించిఅవగాహన కల్పించి, ఫెసిలిటేషన్ సెంటర్ నందు పోస్టల్ బ్యాలట్ ఉపయోగించుకొను ఎన్నికలసిబ్బందికి ఏ విధముగా పోస్టల్ బ్యాలట్ ఉపయోగించుకోవాలో తెలియజేయవలసినదిగాసూచనలు జారీ చేశారు.సెక్టార్ ఆఫీసర్లకు, హెూమ్ ఓటింగ్ 85 సంవత్సరాలు దాటిన ఓటర్లు, పిడబ్ల్యుడి ఓటర్లు కు సంబంధించి పలుసూచనలు చేసారు. సదరు శిక్షణ కార్యక్రమము నందు పోల్ డే మేనేజ్ మెంట్ సిస్టమ్ గురించి తెలియజేసి,పోలింగ్ రోజు చేయవలసిన కార్యక్రమములు మాక్ పోల్, పోలింగ్ ప్రారంబము, ప్రతి రెండు గంటలకుపోలింగ్ శాతము తెలియజేయుట, పోలింగ్ ముగిసిన తరువాత చేయవలసిన కార్యక్రమములుగురించి అన్నింటి మీద అవగాహన కల్పించారు. శిక్షణ కార్యక్రమములో తహసిల్దార్దెందులూరు, పెదపాడు, పెదవేగి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, దెందులూరు,పెదపాడు, ఏలూరు రూరల్ వారు పాల్గొన్నారు.

## ఐటీడీఏ పిఓ తో ఎన్నికల పరిశీలకులు శ్రీరామన్ భేటీ



**బుట్టాయిగూడెం: మేజర్ న్యూస్ :**రానున్న సార్వత్రిక ఎన్నికలకు ప్రత్యేక అబ్జర్వర్గా నియమితులైన డైరెక్టర్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్మెంట్ తమిళనాడు రాష్ట్రాని కి చెందిన శ్రీరామన్ ని పోలవరం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎం .సూర్యతేజ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసారు. కైకలూరు నూజివీడు చింతలపూడి పోలవరం నియోజకవర్గాలకు ప్రత్యేక అబ్జర్వర్గా ఆయన నియమితులయ్యారు. ఎన్నికలకు సంబంధించిన పలు విషయాలపై చర్చించారు.

## జనసేనలో చేరిన వైసీపీ నేతలు



**తాడేపల్లిగూడెం, మేజర్న్యూస్:** తాడేపల్లిగూడెం కూటమి ప్రభుత్వం ద్వారానే గ్రామ స్వరాజ్యం సాధ్యమని కూటమి అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం ఆరుగొలను గ్రామానికి చెందిన అడపా సూరిబాబు నార్ని కార్తీక్ అడపా వాసు, రూరల్ మండలం అధ్యక్షుడు అడప ప్రసాద్ ఆధ్వర్యంలో పలువురు వైసిపి నేతలు బొలిశెట్టి నివాసంలో జనసేన పార్టీలో చేరారు. వీరిని కూటమి అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ జనసేన పార్టీ కండువాలు వేసి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామపంచాయతీ నిధులను దారిమల్లించి పంచాయతీల్లో అభివృద్ధి వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని గ్రామానికి సేవ చేద్దామన్న స్థానిక నాయకుల తీర్చుకోలేని స్థితిలో పార్టీని వీడుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక గ్రామాభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళ్తామన్నారు.

# జగన్ ప్రభుత్వాన్ని చిత్తుగా ఓడించండి

### అఖిలభారత రాష్ట్ర పెన్షనర్ల సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి జి పూర్ణచంద్రరావు



**పెనుమంట్ర,మేజర్న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులను పెన్షనర్లను సామాన్య ప్రజానీకాన్ని నడ్డి విరిసిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని చిత్తుగా ఓడించాలని అఖిలభారత రాష్ట్ర పెన్షనర్ల సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి జి పూర్ణచంద్రరావు పిలుపునిచ్చారు. బుధవారం పోలమూరు లో చంద్రబాబు గెలుపు పెన్షనర్ల పిలుపు కరపత్రాన్ని మాజీ మంత్రి టీడీపీ పోలీస్ బ్యూరో సభ్యులు పితాని సత్యనారాయణ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పూర్ణచంద్రరావు మాట్లాడుతూ ఒకటో తేదీన పెన్షన్ రాక టెన్షన్ పడుతూ పదో తేదీ నుండి 20వ తేదీ వరకు ఎదురు చూస్తున్న పెన్షనర్లను ఈ ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు, ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లకు చెల్లించవలసిన పి ఆర్ సి బి ఏ లు జిపిఎఫ్ మెడికల్ బిల్లులు ఇల్లు మొత్తం 30 వేల కోట్ల రూపాయలు ఉన్నాయని అన్నారు 12.30 లక్షల కోట్ల రూపాయలు ఎస్సీ ఎస్టీ బీసీలకు 2000 కోట్ల రూపాయలు తనని చెప్పిన జగన్ మోహన్ రెడ్డి మిగిలిన 10 లక్షల కోట్లు ఎవరి జేబులోకి వెళ్లాయని సూటిగా ప్రశ్నించారు పరిశ్రమల రాక యువత ఉద్యోగ అవకాశాలు లేక అనేక ఇబ్బందులు పడ్డారని అన్నారు రాష్ట్రంలో పరిశ్రమల లేక ఉపాధి అవకాశాలు లేక భవన నిర్మాణ కార్మికులు వలసలు వెళ్లారని అన్నారు, పితాని సత్యనారాయణ ను నరసాపురం పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి భూపతి రాజు శ్రీనివాస వర్మను అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు. రాష్ట్ర ఎక్సైజ్ ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షులు టిడిపి నాయకులు బుంగ సారధి మాట్లాడుతూ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా ఎస్సీ ఎస్టీ సప్లెన్ను చట్టబద్ధత కల్పించి ఎస్సీ ఎస్టీ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని అయితే ఆ నిధులను జగన్మోహన్ రెడ్డి మళ్లించి దళితులను వంచించారని అన్నారు అంబేద్కర్ విదేశీ విద్యను నిధులు పెంచుతున్నామని చెప్పి దళిత విద్యార్థులను వంచించారని అన్నారు. దళితులకు అందవలసిన 27 సంక్షేమ పథకాలను చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని జగన్మోహన్ రెడ్డిని దళితులంతా ఓడించి వైసిపి ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల సంఘం నాయకులు విజ్ దం చౌదరి, ఏపీ సచివాలయం సంఘం పి గురవయ్య రాష్ట్ర యుటిఎఫ్ అధ్యక్షులు సిహెచ్ సుభాష్ చంద్రబోస్, ఉపాధ్యాయ సంఘం రిటైర్డ్ ఎంప్లాయిస్ పిల్లి పెద్దరాజు తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపురం అసెంబ్లీకి ఐదుగురు నామినేషన్లు





**నర్సాపురం, మేజర్ న్యూస్:** నరసాపురం అసెంబ్లీ స్థానానికి బుధవారం ఐదుగురు నామినేషన్లు దాఖలు చేసినట్టు రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో అచ్యుత అంబరీష్ తెలిపారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి కానూరి ఉదయ భాస్కరకృష్ణ ప్రసాద్, భారత చైతన్య యువజన పార్టీ నుండిఆకుల వెంకటస్వామి,బహుజన సమాజ్ పార్టీ నుండి బందెల రాజేంద్రప్రసాద్, జై భీమ్రావు భారత్ పార్టీ నుండి పోతురాజు యాకోబు, స్వతంత్ర అభ్యర్థిగా కంచన వెంకట నరేష్ లు ఆర్డీవో తెలిపారు.

## పార్లమెంట్‌కు 5, అసెంబ్లీ కి 35 నామినేషన్లు దాఖలు

**ఏలూరు, మేజర్ న్యూస్ :** జిల్లాలో బుధవారం పార్లమెంట్ కు 5, అసెంబ్లీ కి 35 నామినేషన్లు దాఖలు అయ్యాయి. ఏలూరు పార్లమెంట్ కు యువతరం పార్టీ అభ్యర్థిగా గుగులోతు బాబు 1 సెట్ , భారత చైతన్య యువజన పార్టీ అభ్యర్థిగా బైరబోయిన మాల్యాద్రి 1 సెట్, బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థిగా నిట్టా అఖిల ధరణి పాల్ 1 సెట్, పిరమిడ్ పార్టీ అఫ్ ఇండియా అభ్యర్థిగా గొడుగుపాటి వీర రాఘవులు 1 సెట్, తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పుట్ట మహేష్ కుమార్ 1 సెట్ నామినేషన్లు దాఖలు చేశారు.

ఉంగుటూరు నియోజకవర్గానికి స్వతంత్ర అభ్యర్థిగా నేకూరి ఆశీర్వాదం 1 సెట్, నవరంగ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోట్ల ధర్మ రాజు 1 సెట్, వై.ఎస్.ఆర్.సి పి . పార్టీ అభ్యర్థులుగా పుప్పాల శ్రీనివాసరావు, పుప్పాల అదివల్లి రమణి ఒకొక్క సెట్ చొప్పున దాఖలు చేశారు. దెందులూరు నియోజకవర్గంలో వై.ఎస్.ఆర్.సి పి . పార్టీ అభ్యర్థులుగా కొఠారు అబ్బయ్య చౌదరి, కొఠారు రామచంద్రరావులు 2 సెట్లు చొప్పున, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఆలపాటి నరసింహ మూర్తి, స్వతంత్ర అభ్యర్థులుగా నూతి రవీంద్ర, నూతి నాగరాజు, పచ్చిగోళ్ళ జాన్ ధర్మ రాజు, చెరుకూరి శ్రీరామ్ కుమార్ లు ఒకొక్క నామినేషన్లు దాఖలు చేశారు. ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గానికి పిరమిడ్ పార్టీ అఫ్ ఇండియా అభ్యర్థిగా అల్లూరి సత్యనారాయణ రాజు, బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థిగా ఆందుగల రతన్ కాంత్, స్వతంత్ర అభ్యర్థిగా రాజనాల శ్రీనివాసరావులు ఒకొక్క సెట్ చొప్పున నామినేషన్లు దాఖలు చేశారు. పోలవరం నియోజకవర్గంలో వై.ఎస్.ఆర్.సి పి . పార్టీ అభ్యర్థులుగా తెల్లం రాజ్యలక్ష్మి 3 సెట్లు, తెల్లం బాలరాజు 2 సెట్లు, జనసేన అభ్యర్థిగా చిర్రి బాలరాజు, స్వతంత్ర అభ్యర్థిగా కొవ్వాసి జగదీశ్వరి ఒకొక్క నామినేషన్ చొప్పున దాఖలు చేశారు. చింతలపూడి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులుగా సొంగా రోషన్ కుమార్ 2 సెట్లు, సొంగా ఇస్సాక్ రాజ్ 1 సెట్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఉన్నమట్ల రాకడ ఎలిజా, స్వతంత్ర అభ్యర్థులుగా తొర్లపాటి శ్రీనివాసరావు, వెంప దుర్గా రావు, కలపాలి ప్రసాద్ లు ఒకొక్క నామినేషన్ చొప్పున దాఖలు చేశారు.. నూజివీడు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా కొలుసు పార్థసారథి 1సెట్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మరీదు కృష్ణ 1 సెట్, స్వతంత్ర అభ్యర్థులుగా పాము రవీంద్రనాథ్ 3 సెట్లు, చలిగంటి వెంకటేష్ 1 సెట్ నామినేషన్లు దాఖలు చేశారు. కైకలూరు నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా కామినేని శ్రీనివాస్ 2 సెట్లు, వై.ఎస్.ఆర్.సి పి . పార్టీ అభ్యర్థులుగా దూలం నాగేశ్వరరావు, దూలం వీర కుమారి లు 2 సెట్లు, తిరువీధుల శారద ఒక సెట్, స్వాతంత్ర అభ్యర్థులుగా గునుకుల నారాయణ, తిరువీధుల శారద, బొద్దు కిరణ్ కుమార్ లు ఒకొక్క నామినేషన్లు చొప్పున దాఖలు చేశారు.

## ఎన్డీఏ అభ్యర్థులకు ఓట్లు వేయండి




**నరసాపురం, మేజర్ న్యూస్:** పట్టణంలోని 10 వార్డు వ వార్డులో ఎన్డీఏ కూటమి బలపరిచిన జనసేన యం యల్ ఏ అభ్యర్థి బొమ్మడి నాయకర్,బిజెపి ఎంపీ అభ్యర్థి భూపతి రాజు శ్రీనివాస వర్మలకు ఓట్లు వేయవలసిందిగా అభ్యర్థిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి,కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్, కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు అభిమానులు, తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, బిజెపి పార్టీ కుటుంబ సభ్యులుపాల్గొన్నారు.

## మాజీ మంత్రి పితాని గెలుపు కోసం కోడళ్ళు ఇంటింటా ప్రచారం



**పెనుగొండ, మేజర్ న్యూస్:**–మాజీ మంత్రి ,టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు ఆచంట అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి పితాని సత్యనారాయణ గెలుపు కోసం కోడళ్ళు పితాని నాగ సాహిత్య, పితాని స్వాతి పెనుగొండ మండలం దొంగరావిపాలెంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ నిత్యం ప్రజా సేవలో ఉన్న పితాని సత్యనారాయణ ను సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. రాష్ట్రంలో ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిరుద్యోగ యువతీ యువకులకు మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు భర్తీ చేస్తారని చెప్పారు. సూపర్ సిక్స్ పథకాల ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, ఉద్యోగ మహిళలకు నిరుద్యోగ భృతి, 45 ఏళ్లకే మహిళలకు 1500 రూపాయలు, తల్లికి వందనం ద్వారా ఎంతమంది పిల్లలు చదువుకుంటే ఒక్కొక్క పిల్లవాడికి 15 వేల రూపాయలు ప్రోత్సాహకంగా అందించడం జరుగుతుందన్నారు. డ్వాక్రా మహిళలకు కోటి రూపాయల వరకు రుణాలు అందించడం జరుగుతుందన్నారు. ఐదేళ్ల పాలనలో నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటాయని నియంత్రించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని సామాన్యుల నడ్డి విరిచిన ప్రభుత్వం జగన్ రెడ్డి ప్రభుత్వం అని అన్నారు. తెలుగుదేశం బిజెపి జనసేన ఉమ్మడి అభ్యర్థి పితాని సత్యనారాయణకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టిడిపి తెలుగు మహిళలు, జనసేన వీర మహిళలు, బిజెపి మహిళా మోర్చా నాయకులు కార్యకర్తలు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఈ ఆదివారం సాయంత్రం జి తెలుగులో హనుమాన్




**ఏలూరు ,మేజర్న్యూస్:** వారం వారం సరికొత్త సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తున్న జి తెలుగు ఈ వారం మరో సూపర్ హిట్ పాన్ ఇండియా సినిమాతో మీ ముందుకు రానుంది. థియేటర్, ఓటీటీలోనూ ప్రేక్షకులను ఆకట్టుకున్న సెన్సేషనల్ మూవీ హనుమాన్, డైరెక్టర్ ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో ప్రముఖ నిర్మాత నిరంజన్ రెడ్డి సమర్పణలో రూపొందిన ఈ సినిమాను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ అందిస్తోంది జీ తెలుగు ప్రతిభావంతులైన నటీనటులు, సాంకేతిక నిపుణులతో రూపొందిన హనుమాన్ ' చిత్రాన్ని ఆస్వాదించడానికి మీరూ సిద్ధంగా ఉండండి. బుల్లితెరపై 'హనుమాన్' ఆగమనం ఈ ఆదివారం (ఏప్రిల్ 28) సాయంత్రం 5:30 గంటలకు జీ తెలుగులో ప్రసారం కానుంది.

ఆకట్టుకునే కథ, యాక్షన్ సీక్వెన్స్, హనుమంతు, మీనాక్షి (అమృతా అయ్యర్)ల ప్రేమ వంటి అంశాలతో ఆసక్తికరంగా సాగే ఈ సినిమా ప్రేక్షకులను ప్రతిక్షణం ఉత్కంఠకు గురిచేస్తుందనడంలో సందేహం లేదు. ప్రేమ, ధైర్యం, దైవత్వంతో ముడిపడి ఉండే హనుమాన్ సినిమా ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది.ఈ వారాంతాన్ని మరింత స్పెషల్ చేసేందుకు సూపర్ హిట్ సినిమా హనుమాన్తో పాటు మరిన్ని సర్ప్రైజ్లను అందిస్తోంది జీ తెలుగు. ఇందులో భాగంగా నిర్వహిస్తున్న సెల్ఫీ కాంటెస్ట్లో పాల్గొని కళ్లుచెదిరే కిచెన్ ఐటెమ్స్ను బహుమతులుగా పొందవచ్చు. ఇందుకోసం మీరు చేయాల్సిందల్లా.. మీ పిల్లలకి ఇష్టమైన సూపర్హీరో గెటప్ వేసి వారితో ఒక సెల్ఫీ తీసుకుని 9966034441 నెంబర్కి మిస్డ్ కాల్ ఇవ్వాలి, లేదంటే టీవీ స్క్రీన్పైన కనిపించే %ు=% కోడ్ని స్కాన్ చేసి కూడా సెల్ఫీని అప్లోడ్ చేయవచ్చు. విజేతల వివరాలను హనుమాన్ సినిమా ప్రసార సమయంలో ప్రకటిస్తారు. అంతేకాదు హనుమాన్ జిగ్సా ఫజిల్ గేమ్ ని %ఓవవ్వశ్రీ బస్త్రబష్ఘుఅ బఝఅ.ఓవవ5.ఞఴఎ% కి లాగిన్ అయి ఇచ్చిన టైమ లోగా లెవల్స్ను పూర్తి చేస్తూ స్కోర్ బోర్డు లో లీడర్ గా నిలవండి ఇంకెందుకు ఆలస్యం వెంటన్ గేమ్ ఆడేయండి!